విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, ఆదివారం 15, అక్టోబర్ 2023

వ్య.కా.సం రాష్ట్ర సదస్సు జయప్రదం చేయండి

విశాలాంధ్ర-రాయదుర్గం: రాష్ట్రంలో కరువు పరిస్థితులను నియంత్రించేందుకు వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని రాయదుర్గం తాలూకా కార్యదర్శి నాగార్జున సిపిఐ నాయకులకు పిలిపించారు. రాయదుర్గం పట్టణంలోని సిపిఐ కార్యాలయంలో శనివారం ఏర్పాటుచేసిన పత్రికా సమావేశంలో ఎం.నాగార్జున మాట్లాడుతూ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని, రాష్ట్రంలో కరువు పరిస్థితులను అధిగమించేందుకు, వలసల నివారణకు ఉపాధి హామీ పనులు తక్షణమే ప్రారంభించాలని వ్యవసాయ కూలీలను, పేదలను, రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని అనేక విధాలుగా నీరు కారుస్తుందన్నారు.

ఉపాధి హామీ కార్మికులకు ప్రభుత్వం ఇచ్చే వెసులుబాటుల విషయమై గతంలో ఇచ్చిన హామీ పనులకు కేంద్రం చేపడంతో పూర్తిగా నిర్వీర్యం చేశారు. అనంతపురం పట్టణంలో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర సదస్సు అనంతపుము నగరంలో ఈనెల 17 వ తేదీన మంగళవారం ఉదయం 11 గంటలకు సంగమేష్ ఫంక్షన్ హాల్ నందు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సదస్సుకు కామ్రేడ్ బినయ్ విశ్వం, ఎంపీ.పార్లమెంట్ సిపిఐ ఫ్లోర్ లీడర్, కామ్రేడ్ కె.రామకృష్ణ, మాజీ ఎమ్మెల్యే, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, దాసరి శ్రీనివాసులు, ఐఏఎస్ పూర్వపు కార్మిక శాఖ ముఖ్య కార్యదర్శి, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కామ్రేడ్, జల్లి విల్సన్ మాజీ ఎమ్మెల్సీ, ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం ప్రముఖ నాయకులు హాజరవుతున్నారు. కార్యక్రమంలో సిపిఐ తాలూకా సహాయ కార్యదర్శి గురుస్వామి, రైతు సంఘం తాలూకా కార్యదర్శి తిప్పేస్వామి, వ్యవసాయ కార్మిక సంఘం ఇంచార్జ్ నరసింహులు, సిపిఐ నాయకులు అంజి, సందీప్ పాల్గొన్నారు.

విద్యుత్ సబ్ స్టేషన్ ముందు వామపక్షాల ధర్నా

విశాలాంధ్ర బ్యూరో-అనంతపురం: ఒక్క ఛాన్స్ ఒక్క ఛాన్స్ ఇవ్వండి అంటూ అధికారంలోకి వచ్చి నమ్మిన ప్రజలపై అధిక విద్యుత్ భారం మోపి నట్టేట ముంచాడని ధ్వజమెత్తుతూ శనివారం గుంత కల్లు పాత కొత్తచెరువు సబ్ స్టేషన్ వద్ద సిపిఐ మండల కార్యదర్శి రాము ఆధ్వర్యంలో ధర్నా నిర్వహిం చారు. ముఖ్య అతిథులుగా నియోజకవర్గ కార్యదర్శి వీరభద్ర స్వామి, సిపిఎం డివిజనల్ నాయకులు దాసరి శ్రీనివాసులు, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పట్టణ కార్య దర్శి చిన్న, పాల్గొన్నారు. నాలుగేళ్లలో దాదాపు ఏడుసార్లు విద్యుత్ ఛార్జీలు పెంచారన్నారు. స్మార్ట్ మీటర్లను కేరళ, తమిళ నాడు, తెలంగాణ, కర్ణాటక, రాష్ట్రాల ఎంపీలు పార్లమెం టులో వ్యతిరేకించారని. మన రాష్ట్రం ఎంపీలు మాత్రం ప్రజలపై ఎంతైనా భారం మోపండి కానీ మా కేసుల జోలికి వెళ్ళొద్దంటూ మోడీకి సరెండర్ అయినారని అన్నారు. రాష్ట్రంలో 1.3 కోట్ల సర్వే నెంబ ర్లకు నాలుగు దిక్కుల జగన్మోహన్ రెడ్డి ఫోటోను ముద్రించి పొలాలలో ఆరు కోట్లు హద్దు రాళ్లను ముద్రించ బోతున్నారని ఒక్కొక్క నెంబర్ రాయికి ?4,500 చొప్పున 6 కోట్ల రాళ్లకు 27 వేల కోట్లు ఖర్చు అవుతున్నాయని ఇది 2024 జనవరిలో రైతుల వద్దకు తీసుకొని రాబోతున్నారని పొలాల్లో నాటే హద్దురాళ్లకి జగన్మోహన్ రెడ్డి బొమ్మ అవసరమా అన్నారు. మోటార్లకు మీటర్లు విద్యుత్ అధికారులు బిగిస్తే రాప్తాడు తదితర ప్రాంతాలలో సిపిఐ నాయకులు ఆ మోటర్‌ను నేలకేసికొట్టారని. విద్యుత్ ఛార్జీలను తగ్గించకపోతే భవిష్యత్తులో ఐదున్నర కోట్ల ప్రజలు నిన్ను బండకేసి కొడతారని హెచ్చరించారు. కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి రామాంజనేయులు, డిహెచ్‌పిఎస్ జిల్లా కార్యదర్శి ప్రభాకర్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు దేవేంద్ర, ఆయా గ్రామాల శాఖా కార్యదర్శులు సూర్యనారాయణ, గురు స్వామి, జిలకర భాస్కర్,, వెంకటేష్, సయ్యద్ బాషా, నాగరాజు, నాగలింగ, గంగాధర్, శ్రీరాములు, సురేష్, ఏఐఎస్ఎఫ్ నియోజకవర్గ కార్యదర్శి వెంకట్ నాయక్, శ్యామ్, నాయకులు నందు సునీల్, బబ్లు, సుందర్, పవన్, మధు, శ్రీరాములు, జిలాన్ రామంజి మస్తాన్, రఫీ, భాషా, వెంకట్ రాముడు పాల్గొన్నారు.

16న ఉరవకొండలో వైకాపా విస్తృత స్థాయి సమావేశం

విశాలాంధ్ర-ఉరవకొండ: ఈనెల 16వ తేదీ సోమవారం ఉరవకొండ మండల వైకాపా విస్తృత స్థాయి సమావేశాన్ని స్థానిక వీరసేవ కళ్యాణ మండపంలో నిర్వహిస్తున్నట్లు ఆ పార్టీ ఉరవకొండ పట్టణ అధ్యక్షులు ఏసి ఎర్రిస్వామి, వైస్ ఎంపీపీ నరసింహులు, ఆ పార్టీ నాయకులు బసవరాజు, గోవిందు, ఓబన్న, వెంకటేశులు, ప్రసాద్ తెలిపారు. శనివారం విలేకరులతో మాట్లాడుతూ ఏపీకి మళ్లీ సీఎం జగన్ కావాలి ఎందుకంటే అనే అంశంపై పార్టీ క్యాడర్‌కు అవగాహన కల్పించేందుకు ఈ సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.పార్టీ పరిశీలకులు శ్రీనివాసులు, ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర రెడ్డి, ఎంపీ తలారి రంగయ్య, యువనేత ప్రణయ్ రెడ్డి హాజరవుతారని తెలిపారు.

ప్రజాక్షేత్రం నుండి చంద్రబాబును దూరం చేసేందుకు జగన్ కుట్ర

విశాలాంధ్ర- శింగనమల: టీడీపీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబును తక్షణమే సూపర్ స్పెషా లిటీ ఆస్పత్రికి తరలించి అధునాతన వైద్యం అందించాలి, ప్రజా నాయకుడు చంద్ర బాబుపై అక్రమ కేసులు బనాయించి 36 రోజులుగా జైలుకే పరిమితం చేసిన జగన్‌రెడ్డి అక్కడ కనీస సౌకర్యాలు కూడా కల్పించకుండా ఇబ్బందులు పాలు చేయడం దుర్మార్గమని బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి ఎం.ఆదినారాయణ మండిపడ్డారు. మీడియా సమావేశంలో మాట్లాడుతూ క్రమశిక్షణతో కూడిన ఆహారపు అలవాట్లు కలిగిన చంద్రబాబుని ఆరోగ్యపరంగా దెబ్బకొట్టి ప్రజాక్షేత్రంలో రానివ్వకుండా ఉండేందుకు జగన్మోహన్ రెడ్డి కుట్ర చేస్తున్నాడని పేర్కొన్నారు.

స్నేహపూర్వక వాతావరణంలో రెవెన్యూ అసోసియేషన్ క్రికెట్ పోటీలు

- మానసిక, శారీరక ఉల్లాసానికి క్రీడలు ఎంతో అవసరం: కలెక్టర్ ఎం.గౌతమి

విశాలాంధ్ర-అనంతపురం వైద్యం : అనంతపురం నగరంలోని ఆర్డీటీ స్టేడియంలో రెవెన్యూ అసోసియేషన్ క్రికెట్ పోటీలు స్నేహపూర్వక వాతావరణంలో నిర్వహించారు. శనివారం రెండురోజులపాటు నిర్వహించే రెవెన్యూ అసోసియేషన్ క్రికెట్ పోటీలను జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్‌తో కలిసి కలెక్టర్ ఎం.గౌతమి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఉదయం నుంచి రాత్రి వరకు ప్రతిరోజు ఎంతో పని ఒత్తిడితో అన్ని శాఖల పనులను రెవెన్యూ ఉద్యోగులు చేస్తుంటారని, వారి మానసిక, శారీరక ఉల్లాసానికి క్రీడలు ఎంతో అవసరమన్నారు. రెవెన్యూ అసోసియేషన్ ఆధ్వర్యంలో నాలుగు టీంలు క్రికెట్ పోటీల్లో పాల్గొంటున్నాయని, ఈ క్రికెట్ పోటీల్లో ఆర్డీవోలు, తహసీల్దారులు, రెవెన్యూ సిబ్బంది పాల్గొంటు న్నారన్నారు. ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం కింద క్రికెట్, వాలీబాల్, కబడ్డీ, ఖో ఖో, బ్యాడ్మింటన్ లాంటి ఐదు రకాల పోటీలు నిర్వహిస్తున్నామని, సచివాలయం, మండల, జిల్లా స్థాయిలో, రాష్ట్రస్థాయిలో క్రీడా పోటీలను నిర్వహించడం జరుగుతుందని, పోటీలను క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్ మాట్లాడుతూ సెలవు రోజులైన శని, ఆదివారాల్లో రెవెన్యూ అసోసియేషన్ క్రికెట్ పోటీలను నిర్వహించడం జరుగుతోందని, కలెక్టరేట్ టీం, అనంతపురం, గుంతకల్లు, కళ్యాణదుర్గం డివిజన్ క్రికెట్ టీంలు ఇందులో పాల్గొంటున్నాయన్నారు. కలెక్టరేట్ టీంకి తాను కెప్టెన్‌గా వ్యవహరిస్తున్నా నన్నారు. ఈరోజు ఉదయం కలెక్టరేట్ టీంతో అనంతపురం డివిజన్ టీం తలపడుతుందని, మధ్యాహ్నం కళ్యాణదుర్గం - గుంతకల్లు టీంల మధ్య 20 ఓవర్ల క్రికెట్ పోటీలు జరుగుతాయని, పోటీల్లో గెలిచిన టీమ్లు ఆదివారం ఫైనల్ లో తలపడతాయన్నారు. ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం కింద 15 ఏళ్లపైబడిన వారు ఎవరైనా పాల్గొనవచ్చన్నారు. కలెక్టర్, జాయింట్ కలెక్టర్‌తో సహా రెవెన్యూ ఉద్యోగులంతా ఎంతో ఉత్సాహంతో క్రికెట్ పోటీల్లో పాల్గొన్నారు. ఈ క్రికెట్ పోటీల్లో ఆర్డీవో నిశాంత్ రెడ్డి, మధుసూదన్, ఆన్సెట్ సీఈఓ కేశవ నాయుడు, తహసీల్దార్ లు శ్రీధర్ మూర్తి హరికుమార్, రాము, మహబూబ్ బాషా, కలెక్టరేట్ ఏవో శ్రీధర్, కలెక్టర్ సీసీలు సంజీవరెడ్డి, హరి, జాయింట్ కలెక్టర్ సిసిలు సంజీవ రాయుడు, షేక్షావలి, రెవెన్యూ అసోసియేషన్ ప్రెసిడెంట్ కుల్లాయప్ప, రెవెన్యూ ఉద్యోగులు పాల్గొన్నారు.

క్రికెట్ ఆడుతున్న కలెక్టర్ ఎం.గౌతమి

శనగల వ్యాపారి ఇంట్లో చోరీ

రూ.10 లక్షలు ఎత్తుకెళ్లిన దొంగలు

విశాలాంధ్ర-ఉరవకొండ: పట్టణంలోని సివివి నగర్‌లో నివాసం ఉంటున్న శనగల వ్యాపారి గోపాల్‌రెడ్డి ఇంట్లో శనివారం తెల్లవారుజామున రూ.10 లక్షల నగదు, బంగారాన్ని దొంగలు దోచుకెళ్లారు. లారీ లోడు రావడంతో శనిగలను ఆన్ లోడ్ చేయించేందుకు వ్యాపారి ఇంటికి తాళంవేసి బయటకు వెళ్లడంతో ఇదే అదునుగా భావించిన గుర్తుతెలియని వ్యక్తులు వ్యాపారి భార్య ఒక గదిలో నిద్రిస్తుండగానే మరొక గదిలో బీరువా తాళాలను పగలగొట్టి ఈ ఘటనకు పాల్పడ్డారు. ఇంటికి తిరిగి వచ్చిన వ్యాపారి ఉరవకొండ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పోలీసులు క్లూస్ టీం ద్వారా విచారణ చేపట్టారు.

ఆల్ ఇండియా వీవర్స్ ఫెడరేషన్ జిల్లా ఇంచార్జిగా సి.మహేష్

విశాలాంధ్ర-ఉరవకొండ: అల్ ఇండియా వీవర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శిగా ప్రస్తుతం పని చేస్తున్న ఉరవకొండకు చెందిన చంగల. మహేష్‌కి అదనంగా అల్ ఇండియా వీవర్స్ ఫెడరేషన్ అనంతపురం జిల్లా ఇంచార్జ్ గాను ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ సభ్యులు పని చేస్తున్న ఉరవ కొండకు చెందిన చందారాముకు అదనంగా జిల్లా అల్ ఇండియా వీవర్స్ ఫెడరేషన్ పరిశీలకులుగా నియమించారు. శనివారం ఉరవకొండలో విలేకరులతో మాట్లాడుతూ మామీద నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన అల్ ఇండియా వీవర్స్ ఫెడరేషన్ జాతీయ అధ్యక్షులు గౌబందారు. ఆనంద్ ప్రసాద్‌రాష్ట్ర అధ్యక్షులు ప్రసాద్‌కి హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

ప్రహరీ నిర్మాణానికి నిధులు మంజూరు

విశాలాంధ్ర-బొమ్మనహాల్: మండలంలోని శ్రీధర ఘట్ట, గ్రామంలో ఎంపీ తలారి రంగయ్య ఎంపీ నిధులతో శ్రీధర్ గట్ట కబురుస్తాన్ ప్రహరీ నిర్మాణానికి రూ.10 లక్షలు మంజూరయ్యాయి శనివారం అనంతపురం పార్లమెంటు సభ్యులు తలారి రంగయ్య స్వగృహంలో 10 లక్షల నిధులు మంజూరు పత్రాన్ని అందజేశారు అలాగే గోవిందవాడ గ్రామానికి స్మశాన ప్రహరి నిర్మించేందుకు త్వరలోనే నిధులు మంజూరు చేస్తానని ఎంపీ తలారి రంగయ్య తెలిపారని పేర్కొన్నారు

మారెమ్మదేవికి ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర-కణేకల్లు: కళేకుర్తి గ్రామంలో వెలసిన మారెమ్మదేవికి శనివారం అమావాస్య సందర్భంగా మండల వైసిపి సీనియర్ నాయకుడు జయరామ్‌రెడ్డి, నాయకులు ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో అమ్మవారికి ఉదయాన్నే గంగపూజ, పంచామృతాబిషేకం, కుంకుమార్చన, పుష్పఅలంకరణ, ఆకుపూజ, మహామంగళహారతి తదితర పూజలను నిర్వహించారు. అనంతరం ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ భాస్కర్ రెడ్డి, ఎంపీటీసీ బోయ మరెన్న పాల్గొన్నారు.

నేమకల్లు ఆంజనేయస్వామి పూజలు

విశాలాంధ్ర-బొమ్మనహాల్: మండలంలోని నేమకల్లు గ్రామంలో వెలిసిన శ్రీ ఆంజనేయ స్వామి వారికి శనివారం అమావాస్య సందర్భంగా విశేష పూజలు జరిగాయి. ప్రధాన అర్చకులు అనిల్ కుమార్ చార్యులు పూజ కార్యక్రమాలు నిర్వహించారు. వేకువజామున సుప్రభాత సేవ, పంచామృత అభిషేకం నిర్మల్య విసర్జన, విష్ణు పారాయణం, అష్టోత్తర శతనామావళి పూజలు నిర్వహించి వెండి కవచం, పుష్పలంకరణ చేసి నైవేద్యం సమర్పించారు.

పి.వెంగన్నపల్లిలో పోలీసుల కార్డెన్ సెర్చ్..

విశాలాంధ్ర-యాడికి: మండల పరిధిలోని పి.వెంగన్న పల్లి గ్రామంలో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు శనివారం యాడికి ఎస్ఐ గురుప్రసాద్ రెడ్డి, పెద్దవప్పూరు ఎస్సై శరత్ చంద్ర, సిబ్బందితో కలిసి కార్డెన్ సెర్చ్ నిర్వహించారు, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుం టామని హెచ్చరించారు, గ్రామంలోని రౌడీషీటర్లకు కౌన్సిలింగ్ ఇస్తూ అనుమానాస్పద ప్రాంతాల్లో క్షుణ్ణంగా తనిఖీలు చేశారు. గ్రామసభ నిర్వహించారు, గ్రామాలలో అందరూ కలిసి ఐకమత్యంతో సోదర భావంతో జీవించాలని కులమతాలను రెచ్చగొట్టే విధంగా వ్యాఖ్యలు చేయకూడదని, మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తించకూడదని తెలిపారు.

సీపీఐ కార్యవర్గం ఎన్నిక

విశాలాంధ్ర-కళ్యాణదుర్గం: ఈనెల 13న జరి గిన నిర్మాణ మహాసభలో నియోజకవర్గ నూతన కార్యవర్గాన్ని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ ప్రకటించారు. రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జగదీష్, జిల్లా కార్యదర్శి జాఫర్ పాల్గొన్నారు. కళ్యాణదుర్గం సిపిఐ నియోజకవర్గ కార్యదర్శిగా జి.గోపాల్ సహాయ కార్యదర్శులుగా వై.గోపాల్ నరసింహులు ఏకగ్రీవంగా ఎన్నికైనారు వీరితోపాటు 17 మంది కార్యవర్గ సభ్యులు 45 మంది కౌన్సిల్ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నిక చేశారు. గోపాల్ గతంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శిగా, ఉపాధ్యక్షులుగా ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులుగా, ప్రధాన కార్యదర్శిగా రాష్ట్ర ఉపాధ్యక్షులుగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులుగా సింగనమల నియోజకవర్గం కార్యదర్శిగా సిపిఐలో పనిచేస్తూ వస్తున్నారు

17న కూడేరులో వైస్సార్సీపీ విస్తృత స్థాయి సమావేశం

- -పార్టీ నూతన మండల కమిటీ ప్రమాణ స్వీకారం
- -ముఖ్య అతిథులుగా హాజరుకానున్న మాజీ ఎమ్మెల్యే విశ్వ, పరిశీలకులు శ్రీనివాసులు, జిల్లా అధ్యక్షులు పైలా,ఎంపీ తలారి రంగయ్య, యువనేత ప్రణయ్ రెడ్డి

విశాలాంధ్ర-కూడేరు: ఈనెల 17 వతేదీ మంగళవారం కూడేరు మండల కేంద్రంలో వైస్సార్ కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు పార్టీ మండల అధ్యక్షుడు బైరెడ్డి రామచంద్రారెడ్డి తెలిపారు. అదే విదంగా ఇటీవలే నియమింపబడిన పార్టీ నూతన కమిటీ సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆయన చెప్పారు. ఉదయం 9:30 గంటలకు స్థానిక శ్రీవాణి స్కూలు ఎదురుగా ఉన్న మైదానంలో ఈ కార్యక్రమాలు జరుపుతున్నామన్నారు.ముందుగా వైస్సార్సీపీ శ్రేణుల ఆధ్వర్యంలో దివంగత మహానేత వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన అనంతరం సభా వేదిక వద్దకు ర్యాలీ ఉంటుందన్నారు.
మొదట నూతన కమిటీ ప్రమాణ స్వీకారం, అనంతరం విస్తృత స్థాయి సమావేశం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిథులుగా నియోజకవర్గ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి, పార్టీ నియోజకవర్గ పరిశీలకులు శ్రీనివాసులు, జిల్లా అధ్యక్షులు పైలా నరసింహయ్య,ఎంపీ తలారి రంగయ్య, యువనేత వై.ప్రణయ్ రెడ్డి హాజరు అవుతారని చెప్పారు. కావున ఈ కార్యక్రమాలకు ఎంపీపీ, జెడ్పిటిసి, వైస్ ఎంపీపీలు, సర్పంచులు, ఎంపిటిసిలు,కో అప్షన్ సభ్యులు, వార్డు సభ్యులు, మండల అగ్రి అడ్వైజరి బోర్డు చైర్మన్, జేసీఎస్ కన్వీనర్, సచివాలయ కన్వీనర్లు,గృహసారథులు, పార్టీ కమిటీ సభ్యులు, బూత్ కమిటీ కన్వీనర్లు, పిఏసీఎస్ చైర్మన్, డైరెక్టర్లు, కార్పొరేషన్ల డైరెక్టర్లు, ఇతర నేతలు తప్పక హాజరు కావాలని రామచంద్రారెడ్డి కోరారు.

ఆధారాలు లేకున్నా జైల్లో పెట్టి ఇబ్బందులు పెట్టడం అన్యాయం

విశాలాంధ్ర-అనంతపురం: మాజీ సీఎం చంద్రబాబు ఎలాంటి అవినీతి చేయకున్నా, ఆధారాలు లేకపోయినా జైల్లో పెట్టి ఇబ్బందులు పెట్టడం అన్యాయమని అనంతపురం టిడిపి డాక్టర్స్ సెల్ అధ్యక్షురాలు డాక్టర్ పత్తి హిమబిందు, రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ పి.ఎం.లక్ష్మీ ప్రసాద్ అన్నారు. శనివారం నగరంలో విలేకరులతో మాట్లాడుతూ ప్రాథమిక ఆధారాలు లేకుండా చంద్రబాబును జైల్లో పెట్టడం సబబు కాదన్నారు. జగన్ వచ్చే ఎన్నికల్లో ప్రజాగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. వైద్యం ఎవరైతే చేస్తారో ఆ డాక్టర్లే హెల్త్ బులెటిన్ విడుదల చేయాల్సి ఉండగా జైలు సూపరింటెండెంట్ తో చంద్రబాబు ఆరోగ్యం గురించి చెప్పించడం ఏంటని ప్రశ్నించారు. మాకేం సంబంధం లేదని అమిత్ షా కూడా లోకేష్ తో చెప్పిన మాట వాస్తవం కాదా అన్నారు.కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ జావీద్, డాక్టర్స్ సెల్ కమిటీ సభ్యులు, మారుతీ గౌడ్, డాక్టర్ సుధాకర్, డాక్టర్ షాబుద్దీన్, శివ, బెస్త సాధికారిక రాష్ట్ర కమిటీ సభ్యులు మేకా షణ్ముఖ, తదితరులు పాల్గొన్నారు.

స్టార్ట్ అప్‌తో పారిశ్రామిక ఉజ్వల భవిత

ఎస్కేయూ అటల్ ఇంకుబేషన్ సెంటర్ నిపుణులు సుజాత

విశాలాంధ్ర -జెఎన్‌టియుఏ: స్టార్ట్ అప్‌తో పారిశ్రామిక ఉజ్వల భవితను అందిపుచ్చుకోవాలని ఎస్కేయూ అటల్ ఇంకుబేషన్ సెంటర్ నిపుణులు పి.సుజాత, ఎం.శేషమ్మ పేర్కొన్నారు. శనివారం అనంతలక్ష్మి ఇంజనీరింగ్ కళాశాలలో నూతన ఆవిష్కరణపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ ఎం.అనంత రాముడు మాట్లాడుతూ.. ప్రజలు ఎదుర్కొంటున్న ఎన్నో సమస్యలకు పరిష్కార మార్గాలను చూపగలిగితే ఆర్థిక వనరులను ఇచ్చేందుకు ఎన్నో సంస్థలు ముందుకు వస్తున్నాయని, ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని సృజనాత్మక, ఆలోచనల్లో వినూత్న పరిశోధన చేయాలన్నారు. కార్యక్రమంలో డైరెక్టర్ ఎం రమేష్ నాయుడు, ప్రిన్సిపల్ డా.మూర్తి రావు ఖోకలే, నైపుణ్య అభివృద్ధి డైరెక్టర్ ఎం సురేందర్ నాయుడు, అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

జైలు అధికారులు తీరు దారుణం..

విశాలాంధ్ర-రామగిరి: మాజీ సీఎం చంద్రబాబు ఆరోగ్యంపై జైలు అధికారులు తప్పుడు సమాచారం ఇవ్వడం దారుణమని, ప్రభుత్వ వైద్యులు ఇచ్చిన నివేదికలోనే ఆయన ఆరోగ్య పరిస్థితి బాగాలేదని చెబుతున్నారని అయితే జైలు అధికారులు మాత్రం అంతా బాగుందని ఎందుకు చెబుతున్నారని మాజీ మంత్రి పరిటాల సునీత ప్రశ్నించారు. బాబు కోసం మేము సైతం కార్యక్రమంలో భాగంగా రామగిరి మండలం నసనకోట గ్రామంలో విస్తృతంగా పర్యటించారు. చంద్రబాబు ఆరోగ్య నివేదిక ఇవ్వడం వెనుక ఎవరున్నారో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. చంద్రబాబు ఎలాంటి తప్పు చేయకపోయినా స్కిల్ డెవలప్మెంట్ కేసులో అక్రమంగా అరెస్టు చేసి ఆయన ఆరోగ్యం దెబ్బతినేలా చేస్తున్నారని ప్రజలకు ఇంటింటా తిరుగుతూ వివరించారు. టీడిపి నేతలు, గ్రామస్తులతో కలిసి చంద్రబాబు ఆరోగ్యం కోసం ఆయన నామ, నక్షత్రం, గోత్రం పేరుతో ప్రత్యేక పూజలు చేయించి హనుమాన్ చాలీసా పారాయణం నిర్వహించారు.

ప్రతి గర్భిణీని 12 వారాలలోపు రిజిస్టర్ చేయించాలి

.జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి

విశాలాంధ్ర-అనంతపురం వైద్యం: జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఈ.బి దేవి అధ్యక్షతన గత నెలలో జిల్లాలో జరిగిన రెండు మాతృ మరణాలు, ఆరు శిశుమరణాలకు గల కారణాలపైన వైద్య సిబ్బందితో శనివారం సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈబి దేవి మాట్లాడుతూ... మాతృ మరణాలు శిశు మరణాలు నివారించాలన్నారు. ఎక్కడైనా మాతృమరణం కానీ శిశు మరణం కానీ జరిగినప్పుడు కారణాలు తెలుసుకోవాల్సిన బాధ్యత వైద్యాధికారులదే అని పేర్కొన్నారు. మరోసారి ఏ ఆసుపత్రిలో కూడా ఎలాంటి కారణంతో కూడా మరణం జరగకుండా వైద్యులు, సిబ్బంది తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి గర్భిణి 12 వారాలలోపు రిజిస్టార్ చేసుకొని ఆమెకు అన్నిరకాల వైద్య పరీక్షలు. వైద్యసేవలు అందించాలని కోరారు. ప్రమాదకర లక్షణాలున్న గర్భిణీల పట్ల తగిన జాగ్రతలు తీసుకొంటూ సుఖ ప్రసవం జరిగేలా చూడాలని ఆదేశించారు. ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కనీసం 10 డెలివరీలు చేయాలని కోరారు. ప్రతి 100 మంది గర్భిణీలలో 10 నుంచి 15 మంది హైరిస్క్ గర్భిణులు ఉంటారని, వారిని మనం గుర్తించాలని అన్నారు. ఊహించిన ప్రసవ తేదీకి మూడు రోజుల ముందే ఆసుపత్రిలో చేర్పించాలని తెలిపారు. సమావేశంలో ప్రభుత్వ ఆసుపత్రి చిన్న పిల్లల వైద్యులు డాక్టర్ శంకర్ నారాయణ డాక్టర్.నిసార్ బేగం, డిప్యూటీ హెల్త్ ఆఫీసర్ గంగాధర్, ఎంపి హెచ్ఈఓ లక్ష్మన్న, ఎంపి హెచ్‌యస్ హేమలత, హెచ్ఈ సుబ్రహ్మణ్యం, తదితరులు పాల్గొన్నారు.

రైతులను నట్టేటముంచిన ప్రభుత్వాలు

విశాలాంధ్ర-శింగనమల: రైతులకు 9 గంటల కరెంటు ఇస్తామని ప్రలోభాలకు గురిచేసి ప్రభుత్వం ఈరోజు కనీసం 4 గంటలు కూడా కరెంటు ఇవ్వలేని దుర్మార్గ పరిస్థితి నెలకొందని తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి దండ శ్రీనివా సులు ఆవేదన వ్యక్తం చేస్తూ మీడియాతో మాట్లాడారు. సీఎం జగన్ మోహన్‌రెడ్డి రైతుల పాలిట యమపాశంగా మారాడని, కనీసం రోజుకు నాలుగు గంటలు కూడా నన్ను విద్యుత్ అందించలేని పరిస్థితి నేడు నెలకొందని ఊరికి పద్దారు. ఒకపక్క కరెంటు కోత అధికమైతే మరో ఒక బిల్లుల మోత మోగుతుందన్నారు.

చంద్రబాబు కోసం పూజలు

విశాలాంధ్ర-అనంతపురం రూరల్: రాజమండ్రి జైల్లో ఉన్న మాజీ సీఎం చంద్రబాబుకు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని హిందూపురం పార్లమెంట్ టి.ఎన్‌టీయూ.సి అధ్యక్షులు తాడాల నాగభూషణం కోరుకున్నారు. శనివారం చంద్రబాబు ఆరోగ్యం బాగుపడాలని కోరుకుంటూ పాపంపేట రామాలయం, శివాలయాల్లో ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేసిన అనంతరం 101 టెంకాయలు కొట్టారు. ఆయన మాట్లాడుతూ కేవలం రాజకీయ కక్షతోనే చంద్రబాబు నాయుడును సీఎం జగన్ అరెస్ట్ చేయించి జైలుకు పంపించారని ఆరోపించారు జైల్లో సరైన మౌలిక సదుపాయాలు కల్పించకపోగా ఆయన ఆరోగ్యానికి ఇబ్బందులు కలిగేలా చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

అగాపే వృద్ధాశ్రమంలో అన్నదానం

విశాలాంధ్ర-యాడికి: మండల కేంద్రంలోని రాఘవేంద్ర కాలనీలో ఉన్న అగాపే వృద్ధాశ్రమంలో శనివారం (శ్రీజ ఎంబ్రాయిడరీ వర్క్) కంప్యూటర్ మగ్గం వర్క్ వేసే శైలజ, లక్ష్మిరెడ్డి పెళ్లిరోజు సందర్భంగా అగాపే వృద్ధాశ్రమంలో అన్నదానం చేసినట్లు ఆశ్రమ ఫౌండర్ బత్తుల ప్రసాద్ తెలిపారు. కార్యక్రమంలో వారి పిల్లలు శ్రీజ, శ్రీలత, అభిలాష్ రెడ్డి, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర శ్రీ సత్యసాయి
www.visalaandhra.com
కర్నూలు, ఆదివారం 15, అక్టోబర్ 2023

నారా చంద్రబాబు నాయుడు అరెస్టు అక్రమం

విశాలాంధ్ర-ధర్మవరం: మాజీ ముఖ్యమంత్రి ప్రతిపక్ష నేత నారా చంద్రబాబునాయుడు అరెస్టు అక్రమమని బిజెపి పట్టణ అధ్యక్షులు డిష్ రాజు, ప్రధాన కార్యదర్శి దుస్సా కృష్ణ, పోరాళ్ల రహీం తెలిపారు. ఈ సందర్భంగా శనివారం మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ ఆదేశాల మేరకు నారా చంద్రబాబు నాయుడు అరెస్టు పట్ల వినూత్న నిరసనలు తెలిపారు. శనివారం బీజేపీ నాయకులు మహిళలు 33వ వార్డు ఇంచార్జ్ పోరాళ్ల రహీం ఆధ్వర్యంలో రాష్ట్రపతికి సంతకాల సేకరణ, పోస్ట్ కార్డుల ఉద్యమమును చేశారు.

నారా చంద్రబాబునాయుడుని అరెస్టు చేయడం చట్టపరంగా సరిగ్గా లేదని, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కక్ష పూరిత ధోరణిలో అరెస్టు చేయడం తగదని వారు తెలిపారు. చంద్రబాబు నాయుడుని విడుదల చేసేంతవరకు బిజెపి తరఫున పోరాటాలను ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కార్యక్రమంలో గంధమనేని నారాయణ స్వామి, ఆదినారాయణ, వెంకటేష్, గిరిధర్, హరి, కాశీ, దావూద్, జి.హరి పాల్గొన్నారు.

ఎం ఏ (అడల్ట్ ఎడ్యుకేషన్) కోర్సును కొనసాగించాలి

సిపిఐ జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్

విశాలాంధ్ర బ్యూరో-శ్రీ సత్యసాయి: శ్రీకృష్ణ దేవరాయ విశ్వవిద్యాలయంలో ఎంఏ అడల్ట్ కోర్సును యధావిధిగా కొన సాగించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి(ఎస్కే యూ మాజీ విద్యార్థి) వేమయ్య యాదవ్ డిమాండ్ చేశారు. శనివారం ఆయన మాట్లాడుతూ ఈవిద్యా సంవత్సరానికి నిర్వహించిన ఏపీ పిజి సెట్ 2023 ఎస్కే యూనివర్సిటీలో ఎంఎ (అడల్ట్ ఎడ్యుకేషన్ కోర్స్)కు నోటిఫికేషన్ ఇచ్చి ప్రవేశ పరీక్ష కూడా నిర్వహించడం జరిగినది ఈ సెప్టెంబర్ 22 తేదీ నుండి ప్రారంభమైన ఆన్లైన్ కౌన్సి లింగ్ వెబ్ ఆప్షన్లో ఎస్కే యూనివర్సిటీలోని ఎంఏ కోర్సును తొలగించారని, ఈ కోర్సులో రాష్ట్రంలో కేవలం ఎస్కే యూనివర్సిటీ మరియు ఎస్వీ యూనివర్సిటీలో మాత్రమే ఉన్నది దీనివలనఈ కోర్సులో చేరడానికి ప్రవేశ పరీక్ష రాసిన విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నారు. 1985లోని ఈ కోర్సును ఎస్కే యూనివర్సిటీలో ప్రారంభించారని అప్పటినుండి నేటి వరకు 38 సంవత్స రాలుగా యుజిసి (గ్రాండ్స్) రాష్ట్ర ప్రభుత్వ బ్లాక్ (గ్రాండ్స్) రెగ్యులర్గా అందుతున్నాయి ఆంధ్రప్రదేశ్ లోని అన్ని విశ్వవిద్యాలయాలలో పలు విభాగాలలో అధ్యాపక సిబ్బంది కొరతగా ఉన్నప్పటికీ ఖాళీగా ఉన్న అధ్యాపక పోస్టులు భర్తీ చేయకుండా ఈ జగన్ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నది. అంతేకాక ఎస్ కే యు వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఎం రామకృష్ణారెడ్డి రేషన్ లైజేషన్ పేరుతో సామాజిక శాస్త్ర విభాగాలలోని అధ్యాపక పోస్టులను ఇంజనీరింగ్, ఫార్మసి కళాశాలకు బదిలీ చేయడం జరిగినది. దీనివల్ల భవిష్యత్తులో సోషియల్ సైన్స్ విభాగాలను మూసివేసే పరిస్థితి ఏర్పడిందని గత సంవత్సరంలో కూడా వైస్ ఛాన్సలర్ యూనివర్సిటీలో ఎల్.ఎల్.బి. మూడేళ్ల కోర్సును మూసివేయడానికి ప్రయత్నించారు. అయితే విద్యార్థులు, ప్రజాప్రతినిధుల ఒత్తిడి మేరకు కొన సాగిస్తున్నారు కరువు పీడిత ప్రాంతమైన రాయలసీమ విద్యార్థుల ప్రయోజనాలు దృష్టిలో ఉంచుకొని ఎం.ఏ, కోర్సును కొనసాగించాలని పేర్కొన్నారు. ఖాళీగా ఉన్న అధ్యాపక పోస్టులు భర్తీ చేయాలని కోరారు.

ఖాదీ వస్త్రాన్ని ఆదరించండి..

విశాలాంధ్ర-ధర్మవరం: ఖాదీ వస్త్రాన్ని ప్రజలందరూ ఆదరించి అభివృద్ధికి పాటుపడాలని శివానగర్ రేషన్ కాది గ్రామోజోగ్ సంస్థ అధినేత చాగంటి నాగరాజు తెలిపారు. శనివారం మాట్లాడుతూ బ్రిటిష్ కాలంలో బాపూజీ మొదలు పెట్టిన ఖాదీ స్వదేశీ ఉద్యమం నుండి మొదలైన ఖాదీ వస్త్రం వ్యవస్థ ఎంతో ప్రాముఖ్యత పొందిందన్నారు. ప్రజలందరూ ఖాదీ వస్త్రాన్నే ఉపయోగించాలని కోరారు. అనంతరం పట్టణంలోని రేషం గ్రామోద్యోగ ఖాదీ సిల్క్ సంఘం ఆధ్వర్యంలో సిబ్బంది, విద్యార్థులు స్థానికులతో కలిసి సమావేశం నిర్వహించారు. ఖాదీ మహోత్సవాన్ని అక్టోబర్ 2 నుండి 30వ తేదీ వరకు నిర్వహించి ఖాదీ వస్త్రంపై విద్యార్థులకు అవగాహన కల్పించడంతో పాటు క్విజ్, వ్యాసరచన, వ్యక్తిత్వపు పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులను పంపిణీ చేశారు.

15 నుంచి శరన్నవరాత్రి వేడుకలు

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని యాదవ వీధిలో గల శ్రీ వేద మాత గాయత్రీ దేవి దేవాలయంలో ఈనెల 15వ తేదీ నుండి 23వ తేదీ వరకు గాయత్రీ దేవి శరన్నవ రాత్రి మహోత్సవ వేడుకలను నిర్వహిస్తు న్నట్లు అర్చక సంక్షేమ సంఘం అధ్యక్షులు రాజశేఖర్ శాస్త్రి, విజయ్ కుమార్, నారాయణమూర్తి, శ్రీ గాయత్రీ బ్రాహ్మణ సేవా సంఘం వారు పేర్కొన్నారు. అర్చక సంక్షేమ సంఘం, గాయత్రీ బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో ఉత్సవాలు ఉంటాయని, ప్రతిరోజు ఉదయం అభిషేకాలు, అష్టోత్తర పూజలు,రాత్రి విశేష అలంకారం ఉంటుందన్నారు. 15న గౌరీ దేవి అలంకారం, 16న రాజా రాజేశ్వరి దేవి, 17న అన్నపూర్ణేశ్వరి దేవి, 18న సంతాన లక్ష్మీదేవి, 19న ధనలక్ష్మీదేవి, 20న సరస్వతి దేవి, 21న మీనాక్షి దేవి, 22న దుర్గాదేవి, 23న గాయత్రీ దేవి అలంకరణ నిర్వహిస్తామని తెలిపారు.

చిక్కింది కొండంత... చూపింది గోరంత...?

నకిలీ బంగారం స్వాధీనంపై అనుమానాలు..?

విశాలాంధ్ర-చిలమత్తూరు: మండలంలో కొడికొండ చెక్ పోస్ట్లో శుక్రవారం సాయంత్రం పోలీసులు బస్సును ఆపి తనిఖీ చేయగా ముగ్గురు వ్యక్తుల వద్ద బంగారం లభించింది. నిందితులను పోలీస్స్టేషనుకు తరలించారు. అయితే పోలీసులుకు కొండంత దొరికితే గోరంత చూపడం పై సర్వత్రా ఆరోపణలు ఉన్నాయి. నకిలీ బంగారుతో మోసం చేస్తున్న ముగ్గురు దొంగలను అరెస్టు చేశామని వివరాలను స్థానిక పోలీస్ స్టేషన్లో శనివారం పోలీసులు ఓ పత్రిక ప్రకటన విడుదల చేశారు. నిందితుల నుంచి 2.85 కేజీ బరువు గల నకిలీ బంగారు చైన్లు, అలాగే రెండు ఒరిజినల్ బంగారు గుండ్లు స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు వెల్లడించారు. నిందితులు గోపాల్ పెమయ్య గారి పల్లి గ్రామం నల్లగుంట్ల పల్లి మండలం వాసి, మరో వ్యక్తి వెంకటరమణ పెమయ్య గారి పల్లి గ్రామం నల్లగుట్లపల్లి మండలం శివమణి గంజికుంట్ల గ్రామం చింతామణి చిక్బలాపూర్ జిల్లా వాసిగా పోలీసులు గుర్తించారు. అయితే వీరు జల్సాలకు అలవాటు పడి తక్కువ ధరకే బంగారం ఇస్తామంటూ ప్రజలకు నకిలీ బంగారం అంటగడుతూ మోసగిస్తున్నారని చెప్పారు. వీరి వద్ద నుంచి మూడు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. వారిపై వివిధ సెక్షన్ల కింద కేసు నమోదు చేసినట్లుగా హిందూపురం రూరల్ సీఐ వేణుగోపాల్ ఎస్సై గంగాధర్ తెలిపారు.

శ్రీ శాంత కళ చౌడేశ్వరి దేవి శరన్నవరాత్రులు..

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని తొగట వీధిలో గల శ్రీ శాంత కళా చౌడేశ్వరి దేవి ఆలయంలో ఈనెల 15 నుండి 23వ తేదీ వరకు 40 వ శరన్నవరాత్రుల మహోత్సవ వేడుకలను నిర్వహిస్తున్నట్లు ఆలయ అభివృద్ధి సంఘం కమిటీ తెలిపారు. శనివారంవారు మాట్లాడుతూ ప్రతిరోజు ఉదయం ప్రత్యేక పూజలు, అభిషేకము, అలంకరణ, తీర్థ ప్రసాద వినియోగాలు ఉంటాయన్నారు. ఈనెల 15న బాల త్రిపుర సుందరి అలంకరణ, 16న పార్వతీదేవి, 17న పద్మావతి దేవి, 18న మహాలక్ష్మి దేవి, 19న లలితాదేవి, 20న సరస్వతి దేవి, 21న అర్థ నారీశ్వరి దేవి, 22న దుర్గాదేవి, 23న శ్రీ శాంత కళ చౌడేశ్వరి దేవి అలంకరణములలో దర్శనం ఇస్తుందన్నారు. 22వ తేదీ సాయంత్రం గ్రామోత్సవం ఉంటుందన్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని, అమ్మవారి కృపకు పాత్రులు కావాలని కోరారు.

చంద్రబాబు ఆరోగ్యంపై కోర్టు జోక్యం చేసుకోవాలి..

విశాలాంధ్ర-పెనుకొండ: టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారాచంద్ర బాబు నాయుడు అక్రమ అరెస్ట్కు నిరసనగా పెనుకొండ పట్టణ కేంద్రంలో నల్ల బెలూన్లతో అంబేద్కర్ విగ్రహం వద్ద శనివారం టీడీపీ నాయకులు నిరసన తెలిపారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సవిత మాట్లాడుతూ వ్యవస్థలను గుప్పిట్లో పెట్టుకుని టీడీపీ అధినేత చంద్రబాబు ఆరోగ్యంపై జగన్ ప్రభుత్వం తప్పుడు సమాచారాన్ని బయటకు పంపుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. బాబుకు సరైన వైద్యం అందించాలని, ఆయనకు ఏదైనా జరిగితే రాష్ట్రం అగ్నిగుండంగా మారిపోతుందని హెచ్చరించారు. సిపిఐ డివిజన్ కార్యదర్శి శ్రీరాములు, సిపిఐ నాయకులు వెంకటరాముడు, కిష్టప్ప, మల్లికార్జున, నరసింహ పాల్గొన్నారు.

ప్రజాక్షేత్రం నుంచి చంద్రబాబును దూరం చేసేందుకే జగన్ రెడ్డి కుట్ర

- చంద్రబాబుని సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్కు తరలించాలి ..

-తెలుగుయువత నాయకులు డిమాండ్

విశాలాంధ్ర-గోరంట్ల: ప్రజా క్షేత్రం నుంచి చంద్రబాబును దూరం చేస్తున్నారని టీడీపీ నాయకులు ధ్వజమెత్తారు. శనివారం స్థానిక తెలుగు యువత కార్యాలయంలో హిందూపురం పార్లమెంటు తెలుగు యువత నాయకులు ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ సైకో ప్రభుత్వం అవలంబిస్తున్న కక్షపూరిత విధానాలు మానుకోవాలన్నారు. ప్రభుత్వంలోని పెద్దల మాటలు బాబు ప్రాణానికి హాని తల పెట్టేలా ఉన్నాయని ఆరోపించారు. తక్షణమే మెరుగైన వైద్యం కోసం సూపర్ స్పెషాలిటీ హాస్పటల్కు తరలించాలని కోరారు. కార్యక్రమంలో హిందూపురం పార్లమెంటు ప్రధాన కార్యదర్శి ఎగువింటి శ్రీనివాసులు, రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి అంబులెన్స్ రమేష్, రాష్ట్ర కార్యదర్శి నరేష్ కుమార్ యాదవ్, పార్లమెంటు కార్యనిర్వహక కార్యదర్శులు శ్రీనివాస్ రెడ్డి,యనమల గంగాధర్, సోమగట్ట మంజునాథ్ పాల్గొన్నారు.

నేడు న్యాయానికి సంకెళ్ల నిరసన

విశాలాంధ్ర - అగళి :

టిడిపి ఆధ్వర్యంలో నేడు న్యాయానికి సంకెళ్లు పేరిట మరో విన్నూత నిరసన కార్యక్రమానికి రాష్ట్ర టీడీపీ కార్యాలయం పిలుపునిచ్చినట్లు జడ్పీటీసీ ఉమేష్ కన్వీనర్ కుమార్స్వామి తెలిపారు. చంద్రబాబు అరెస్టుకు నిరసనగా న్యాయానికి సంకెళ్లు పేరిట నిరసన చేపట్టాలని జాతీయ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి నారాలోకేశ్ పిలుపునిచ్చిన నేపథ్యంలో సాయంత్రం రాత్రి 7 గంటలనుండి 7:05ల వరకు చేతులకు తాడు, రిబ్బను కట్టుకొని ఇంటి నుంచి బయటికి వచ్చి జగన్మోహన్ రెడ్డికి తెలిసేలా నిరసన తెలపాలని సూచించారు. న్యాయానికి ఇంకెన్నాళ్లు సంకెళుఅని నిన దిస్తూ నిరసన తెలిపిన వీడియోలను సామాజిక మాధ్యమాల్లో పోస్ట్ చేసి ధర్మ పోరాటానికి మద్దతుగా నిలవాలని లోకేశ్ పిలుపునిచ్చారాని తెలిపారు.

లక్ష్మీ చెన్నకేశవ స్వామి శరన్నవరాత్రుల మహోత్సవం

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని బ్రాహ్మణ వీధిలో గల శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవాలయంలో ఈనెల 15వ తేదీ నుండి 23వ తేదీ వరకు శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి శరన్నవరాత్రుల మహోత్సవ వేడుకలను నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈవో వెంకటేశులు ఆలయ చైర్మన్ దాశెట్టి సుబ్రహ్మణ్యం, అర్చకులు మకరంద బాబు, కొనేరచార్యులు, భాను ప్రకాష్ తెలిపారు. శనివారం వారు మాట్లాడుతూ శాశ్వత వంశ వారంపర్య ఉభయ దాతలుగా జగ్గా వంశీయులు నిర్వహిస్తున్నారని, ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి కూడా రానున్నారని తెలిపారు. ఈనెల 15న శ్రీ వెంకటేశ్వర స్వామి అలంకారం, 16న శ్రీ గాయత్రీ దేవి, 17న శ్రీ లలితా దేవి, 18న రాజరాజేశ్వరి దేవి, 19న శ్రీ లక్ష్మీనరసింహస్వామి, 20 న శ్రీ గజలక్ష్మీదేవి, 21న శ్రీ అన్నపూర్ణేశ్వరి దేవి, 22న శ్రీ దుర్గా దేవి, 23న గ్రామోత్సవ అలంకారములు నిర్వహిస్తామని తెలిపారు. దాతల పేరిట ప్రత్యేక పూజలు కూడా నిర్వహిస్తామని తెలిపారు.

బాబు కోసం మేము సైతం..

మాజీ మంత్రి పల్లె ప్రచారం

విశాలాంధ్ర-ఓబుళదేవరచెరువు: "బాబు కోసం మేము సైతం.. టిడిపి అధిష్టానం పిలుపు మేరకు మాజీ మంత్రి, పుట్టపర్తి నియోజకవర్గం టిడిపి ఇంచార్జి పల్లె రఘునాథ్ రెడ్డి కరపత్రాల ప్రచారం చేపట్టారు. మండలంలోని కొండకమర్ల పంచాయతీ వీరప్పగారిపల్లిలో శనివారం పల్లె పర్యటించారు. బాబు కోసం మేము సైతంతో ముద్రించిన కరపత్రాలను ప్రజలకు, కార్యకర్తలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి పల్లె మాట్లాడుతూ చంద్ర బాబు బస్సు యాత్ర, యువనేత నారా లోకేష్ యువగలం పాదయాత్ర కు ప్రజల నుంచి వస్తున్న ఆదరణ, స్పందన చూసి ఓర్వలేక జగన్రెడ్డి ప్రభుత్వం అక్రమంగా చంద్రబాబుపై కేసులు బనాయించి జైలు పాలు చేసిందని ఆయన ప్రజలకు వివరించారు. రానున్న ఎన్నికల్లో జగన్ రెడ్డి ప్రభుత్వానికి ప్రజలే తగిన గుణపాఠం చెప్పాలని విన్నవించారు. ఇటీవల గ్రామంలో జరిగిన ఇరువర్గాల ఘర్షణలో గాయపడిన గంగులప్ప, ఆంజనేయులు, ఈశ్వ రమ్మ, భాగ్యమ్మపల్లె పరామర్శించారు. కార్యక్ర మంలో నాయకులు, కార్య కర్తలు గ్రామ కమిటీ అధ్యక్షుడు గొర్ల శంకర, పార్లమెంట్ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ జాగీ రహ్మద్, ఎస్సీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి రామాంజనేయులు, పార్లమెంటు తెలుగు యువత కార్యదర్శి జయచంద్ర రెడ్డి, నియోజకవర్గ బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి ఈడగొట్టు ఆంజనే యులు, నియోజవర్గ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి సన్నకాల గంగాద్రి, మండల మైనార్టీ సెల్ ఉపాధ్యక్షుడు శ్యాముస్ పాల్గొన్నారు.

రేపటి నుంచి కన్యకా పరమేశ్వరి దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని ఆర్య వైశ్య కులదైవమైన వాసవి కన్యకా పరమేశ్వరి దేవి ఆలయంలో ఈనెల 15వ తేదీ నుంచి 26వ తేదీ వరకు శరన్నవరాత్రి మహోత్సవ వేడుకలను నిర్వహిస్తున్నట్లు ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కలవల మురళీధర్, ప్రధాన కార్యదర్శి కాకుమారి విద్యాసాగర్, కోశాధికారి ఓవి. ప్రసాద్ పేర్కొన్నారు. శనివారం వారు మాట్లాడుతూ ఈనెల 15న పార్వతీదేవి అలంకారం, 16న అన్నపూర్ణేశ్వరి దేవి అలంకారం, 17న వాసవి దేవి అలంకారం, 18న శ్రీ రాజా రాజేశ్వరి దేవి అలంకారం, 19న ధనలక్ష్మి దేవి అలంకారం, 20న శ్రీ సరస్వతీ దేవి అలంకారం, 21న గాయత్రీ దేవి అలంకారం, 22వ తేదీ దుర్గాదేవి అలంకారం, 23వ తేదీ విజయలక్ష్మి దేవి అలంకారము, గ్రామోత్సవం, 24 వసంతోత్సవం, ఉయ్యాల ఉత్సవం, 25న విహారిణి మహోత్సవం, 26న అభిషేకం, సంప్రోక్షణ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

బాధిత కుటుంబాలకు ఎమ్మెల్యే పరామర్శ

విశాలాంధ్ర-కొత్తచెరువు: ఎర్రబెల్లి గ్రామానికి చెందిన వైసిపికి చెందిన పలు కుటుంబాలను పుట్టపర్తి ఎమ్మెల్యే డి. శ్రీధర్ రెడ్డి శనివారం పరామర్శించారు. వైసిపి నాయకుడు నరసింహారెడ్డి ఇటీవలే అనారోగ్యానికి గురై చికిత్స అనంతరం ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటుండగా ఆయనను పరామర్శించి అనారోగ్యాన్ని గల కారణాలను అడిగి తెలుసుకున్నాడు. అలాగే వాలంటరీ జోష్ణ భర్త నాగరాజు ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందాడు. వీరి కుటుంబాన్ని కూడా ఆయన పరామర్శించి వారికి ఆర్థిక సహాయం అందజేశారు. ప్రభుత్వపరంగా అన్నివిధాలా ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. ధైర్యంగా ఉండాలని సూచించారు.

నూతన ఎస్సైకు సన్మానం..

విశాలాంధ్ర-పెనుకొండ: కియా ఇండస్ట్రియల్ పోలీస్ స్టేషన్లో నూతన ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన రమేష్ను శనివారం పోలీస్ స్టేషన్లో నాయకులు మర్యాద పూర్వకంగా కలసి సన్మానించారు. మండల వైస్ ఎంపీపీ రామాంజనేయులు ఎంపీటీసీ నిర్మల నారాయణస్వామి వెంకటగిరి పాలెం సర్పంచ్ ఆదినారాయణ కురువాండ్లపల్లి మారుతి లింగమయ్య మనోహర్ గుట్టూరు సచివాలయం కన్వీనర్లు బాబు రామచంద్ర కలిసి ఆయనను ఘనంగా సన్మానించారు.

ఘనంగా మేరీ మట్టి మేరా దేశ్

విశాలాంధ్ర-పెనుకొండ: పరిటాల శ్రీరాములు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్.ఎస్.ఎస్ విభాగం ఆధ్వర్యంలో శనివారం మేరీ మట్టి మేరీ దేశ్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఆజాదీకా అమృత్ మహోత్సవ్లో భాగంగా ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పట్టణంలో ర్యాలీ నిర్వహించి తదనంతరం "కళాశ్ " యాత్రలో భాగంగా సేకరించిన పవిత్ర మట్టిని పట్టణంలోని ప్రభుత్వ వైద్యుల చేతుల మీదుగా సత్యసాయి సేవా సమితి తాలూకా అధ్యక్షులు శంకర్కి అందజేశారు. భారత ప్రభుత్వం యువ జన సర్వీసుల శాఖ ఆధ్వర్యంలో నడిచే ఎన్ఎస్ఎస్ పథకంలో వాలంటీర్లుగా పిలవబడే విద్యార్థులు జాతిని తెల్ల దొరల నుండి విముక్తి చేయడం కోసం ఎంతోమంది మహనీయులు భరతమాత నేలను ముద్దాడారని, అటువంటి మహనీయుల అడుగుజాడల్లో దేశ ప్రతిష్టను పెంచడంలో భాగస్వామ్యాలు కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ జయప్ప, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి రంగనాయకులు, అధ్యాపకులు రామన్న, సంజీవరెడ్డి, నాగరాజు, రొద్దం ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి చాంద్ భాష, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

దేవాలయ నిర్మాణానికి విరాళం..

విశాలాంధ్ర-గోరంట్ల: గోరంట్ల మండలంలోని వానోవోలు గ్రామంలో వెలిసిన శ్రీ కస్తూరి రంగనాథ స్వామి దేవాలయం ఆలయపునః నిర్మాణం కొరకు జీనవాండ్ల పల్లి వాస్తవ్యులైన ప్రతిభ మరియు నరేష్ పుణ్య దంపతులు రూ.10,116 విరాళం అందించారు, అలాగే బాచన్న పల్లి గ్రామస్తులైన మద్దిపేట్ల ఈశ్వరయ్య రూ.10116 విరాళం ను దేవాలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఇదే గ్రామస్తులైన బాలకృష్ణ చౌదరి రూ.10,116 విరాళం ఇచ్చారు. గోరంట్లకు చెందిన గాండ్ల చంద్రశేఖర్ రూ.5,116, వానవోలు గ్రామస్తులైన కాయల ప్రకాష్ 5,116 విరాళం అందించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా దాతలకు దేవాలయ అభివృద్ధి కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

ముఖ్యమంత్రి పర్యటనను అడ్డుకుంటాం..

సీపీఐ జిల్లా కార్యదర్శి వేమయ్యయాదవ్

విశాలాంధ్ర- నల్లమాడ: ఈ నెల 19వ తేదీన పుట్టపర్తిలో నిర్వహించే ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పర్యటనను అడ్డుకుంటామని సీపీఐ జిల్లా కార్యదర్శి వేమయ్యయాదవ్ తెలిపారు. శనివారం మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ కూడలిలో ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఎం గంగాధర్ ఆధ్వర్యంలో నిర్వహించన మండల మహాసభకు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రతిపక్షంలో వుండి పుట్టపర్తి, కదిరి తదితర నియోజకవర్గంలో నెలకొంటున్న సమస్యలపై ఆరాతీశారని, అప్పటి ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు చేపట్టిన పథకాలల్లో భాగంగా ఆయన ప్రభుత్వాన్ని తప్పు పట్టారు. నేను అధికారంలోకి వస్తే పుట్టపర్తి,కదిరి ప్రాంతాలకు కృష్ణానది జలాశయం నుంచి తాగు, సాగునీరు 3.60 వేల ఎకరాలకు శ్రీశైలం ప్రాజెక్టు నుంచి పోలవరం కుడికాలువ నుంచి 100 టీఎంసీల నీరు తెప్పిస్తాయిని హామీ ఇచ్చారు. కిరణ్ కుమార్ రెడ్డి ముఖ్యమంత్రిగా వున్నప్పటి నుంచి ఉమ్మడి రాష్ట్రం లో రూ 92 కోట్ల రూపాయల మన రాష్ట్రం అప్పులు ఊబిలో వుంటె అప్పటి నుంచి ప్రస్తుతం మన ఏపి రాష్ట్ర ప్రభుత్వం రూ.10 లక్షల కోట్ల రూపాయల లో కూరుకు పోయిందని ఆవేదన వ్యక్తం పరిచారు. అందులో భాగంగా ప్రపంచ బ్యాంకు నందు రూ10 పది లక్షల కోట్ల ల్లో అప్పు తీసుకోగా వాటిలో కేవలం వివిధ పథకాల వాటికి పంపిణీ చేశావు మిగిలిన మొత్తం ఏం చేశావని ప్రశ్నించారు. ఉమ్మడి జిల్లాలో ఆనాటి బలవంతులు కొక్కంటి, పాము దుర్తి, పెడబల్లి గ్రామంలో బలమైన భూసాములతో నిరు పేదలకు భూములను పంపిణీ చెందిన గణత సీపీఐ పార్టీ కి దక్కిందన్నారు. ఏపీ ప్రభుత్వంలో 62 వేల ఇళ్లు మంజూరు అయ్యాయి వాటిలో 32 ఇళ్లు పూర్తిగా కాలేదని వాటిలో పాతిక శాతం కంప్లీట్ కాలేదని దుయ్యబట్టారు. కేరల రాష్ట్ర ప్రభుత్వం మాదిరిగా రూ7.50 వేలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. డివిజన్ సీపీఐ కార్యదర్శి ఆంజనేయులు మాట్లాడుతూ పుట్టపర్తి ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి నివాసంలో జగనన్న కాలనీ కోసం దాదాపు 32 ఎకరాల కొనుగోలు చేసి ఇంతవరకు జగనన్న ఇళ్లు కట్టించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు మగ్గం చంద్ర, సహాయ కార్యదర్శులు రామప్ప, సులోచన మిగిలిన పది మంది సభ్యులను ఎంపిక చేశారు. కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి వెంకటరమణ, ఆర్ఎస్ గంగరాజు, ఆంజినే యులు సీనియర్ నాయకుడు ఆయాషాబ్, గంగాధర్ మాజీ సీపీఐ మండల కార్యదర్శి చంద్ర పాల్గొన్నారు.

ఎందుకు ఇంత నిర్లక్ష్యం..

ప్రభుత్వానికి చంద్రబాబు పట్ల బాధ్యత లేదా?

విశాలాంధ్ర-ధర్మవరం: మాజీ ముఖ్యమంత్రి ప్రతిపక్ష నేత చంద్రబాబు నాయుడు పట్ల ప్రభుత్వం ఎందుకు ఇంత నిర్లక్ష్యంగా ఉందని, ప్రతిపక్షాల పట్ల ప్రభుత్వానికి కనీస బాధ్యత కూడా లేదు అని టిడిపి నాయకులు కమతం కాటమయ్య, పనికుమార్, భీమనేని ప్రసాద్నాయుడు, నాగూరు హుస్సేన్, పురుషోత్తం గౌడ్, అంబటి సనత్ పేర్కొన్నారు. శనివారం టిడిపి పరిటాల శ్రీరామ్ ఆదేశాల మేరకు వైసిపి ప్రభుత్వ నిర్లక్ష్య నిరంకుశ వైఖరికి నిరసనగా అర్థనగ్న ప్రదర్శనంగా టిడిపి జెండాలతో, పట్టణంలోని గాంధీ నగర్ సర్కిల్ నుండి ఎన్టీఆర్ సర్కిల్, కళాజ్యోతి సర్కిల్, కాలేజీ సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించారు. జైలులో చర్మవ్యాధితో బాధపడుతూ, డి హైడ్రేషన్కులోనైనా చంద్రబాబుకు సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో తప్పక వైద్యం అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వైసీపీ ప్రభుత్వానికి రాష్ట్ర ప్రజలే గట్టిగా బుద్ధి చెబుతారని తెలిపారు. కార్యక్రమంలో చీమల రామాంజి, రాళ్లపల్లి షరీఫ్, బొట్టు కృష్ణ, అడ్రా మహేష్, కేశగాళ్ళ శ్రీనివాసులు, మాధవ రెడ్డి, గోశాల శ్రీరాములు, బాబ్జి, రాజా పాల్గొన్నారు.

జంతర్ మంతర్ వద్ద రిలే నిరాహారదీక్షలో పాల్గొన్న కోట్ల రంగనాథ్



విశాలాంధ్ర-గుడిబండ: దేశ రాజధాని న్యూఢిల్లీలో నేను సైతం బాబుకు మద్దతు కోసం ఢిల్లీ నగరంలో జంతర్ మంతర్ వద్ద నిర్వహించిన రిలే నిరాహారదీక్షలో మడకశిర టీడీపీ సీనియర్ నాయ కుడు కోట్ల రంగనాథ్ పాల్గొన్నారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ప్రతిపక్ష పార్టీలను అణచివేసేందుకు అక్రమ అరెస్టులకు పాల్పడుతోందని, ఇది ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టు అన్నారు. ఇప్పటికే వైకాపా ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత వ్యక్తమవుతోందని, రాబోయే కాలంలో జగన్మోహన్రెడ్డిని ఇంటికి పంపడం ఖాయమన్నారు. కార్యక్రమంలో విశాఖపట్నం పుచ్చ విజయ్కుమార్, నోయిడా అనిత, ఉష, సునీత, కోట్ల రంగనాథ్ పాల్గొన్నారు.

ఉచిత గుండె వైద్య శిబిరం ..

విశాలాంధ్ర-పెనుకొండ: ఆత్మీయ ట్రస్ట్ ధర్మవరం వారి ఆధ్వర్యంలో అనంతపురం నగరానికి చెందిన మార్క్ సూపర్ స్పెషాలిటీ హార్ట్ కేర్ హాస్పిటల్ వారి సౌజన్యంతో 1 శనివారం ఎస్వీఆర్ హాస్పిటల్లో ఉచిత గుండె వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంను ఆత్మీయ ట్రస్ట్ చైర్మన్, యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు శెట్టిపి జయచంద్ర రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్, భూతన్న, నారాయణ స్వామి ప్రారంభించారు. 2డి ఎకో/ ఈసీజీ / బ్లడ్ షుగర్ / బి.పి. తదితర వైద్య పరీక్షలను 154 మందికి నిర్వహించారు.

క్రీడా పోటీలలో రాష్ట్రస్థాయికి ఎంపిక

విశాలాంధ్ర-పెనుకొండ: మావటూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని 9వ తరగతి చదువుతున్న మహేష్ ఉమ్మడి అనంతపురం జిల్లా బాలుర ప్రభుత్వ పాఠశాలలో జరుగుతున్న ఖో- ఖో క్రీడాపోటీలలో జిల్లా స్థాయిలో పోటీ పడి రాష్ట్ర స్థాయి ఖో-ఖో పోటీలకు ఎంపికయ్యాడు. రాష్ట్ర స్థాయి పోటీకి ఎంపిక కాబడిన మహేష్ను ఉపాధ్యాయుడు జయ ప్రసాద్, ప్రధానోపాధ్యాయులు శ్రీలత, ఉపాధ్యాయులు అభినందించారు.

మా సమస్యలు పరిష్కరించండి..

విశాలాంధ్ర-ధర్మవరం: సమగ్ర శిక్ష కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ శనివారం ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డికి వినతిపత్రాన్ని ఉద్యోగులు అందజేశారు. 19 ఏళ్లుగా డేటా ఎంట్రీ ఆపరేటర్స్, కేజీవీబీ టీచింగ్ అండ్ నాన్ టీచింగ్ ఉద్యోగులుగా, పార్ట్ టైం ఇన్స్ట్రక్టర్లుగా, ఆయాలుగా, ఫిజియో థెరపిస్టులుగా, మండల లెవెల్ అకౌంటెంట్ ఉద్యోగాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ మీ సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకొని వెళ్లి పరిష్కరించే విధంగా కృషి చేస్తానని తెలిపారు. కనీస వేతనం అమలు చేయాలని, ఉద్యోగులు మృతి చెందితే ఎక్స్గ్రేషియా కింద 10 లక్షలు వెంటనే మంజూరు చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు,.. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి రామన్న, అధ్యక్షులు ఓబిరెడ్డి, ఉద్యోగులు వరలక్ష్మి, వరాలు, శకుంతల, చంద్రయ్య, రాజేష్, భాస్కర్, పోతులయ్య తదితరులు పాల్గొన్నారు.